APTEL/26/A4269

# అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ మంగళవారం 25 ఆగస్టు 2026 సంపుటి: 01 సంచిక :90 పేజీలు : 04 వెల: 2-00/-

## ఒకేసారి వస్తున్న రైళ్లు - ఔటర్ల వద్దే పడిగాపులతో ప్రయాణికులకు నరకం



- ఏకకాలంలో రెండు, మూడు రైళ్లు వచ్చేలా రైల్వే షెడ్యూళ్లు
- పరిమిత ప్లాట్‌ఫారమ్‌లు ఉండటంతో తప్పని ఇబ్బందులు
- ఖాళీ లేక ఔటర్ సిగ్నళ్ల వద్దే రైళ్ల నిరీక్షణ
- ఏకకాలంలో రెండు, మూడు రైళ్లు వచ్చేలా రైల్వే షెడ్యూళ్లు
- ఏకకాలంలో రెండు, మూడు రైళ్లు వచ్చేలా రైల్వే షెడ్యూళ్లు

ఢిల్లీ : రైల్వే అధికారుల సమన్వయ లోపం ప్రయాణికులకు శాపంగా మారుతోంది. లోపభూయిష్టమైన రైల్వే షెడ్యూళ్లు ప్రయాణికులకు నరకం చూపిస్తున్నాయి. ఏకకాలంలో రెండు, మూడు రైళ్లు గుంటూరు స్టేషన్‌కు వచ్చేలా టైమ్‌టేబుల్ రూపొందించారు. పరిమిత ప్లాట్‌ఫారమ్‌లు, ట్రాక్‌లు ఉన్న స్టేషన్లలో మిగతా..2లో

## తెలంగాణలో నేడు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం



- బంగాళాఖాతంలో అల్పపీడనం.. తెలంగాణలో రెండ్రోజులు అతిభారీ వర్షాలు
- పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్
- ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలుల హెచ్చరిక
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

హైదరాబాద్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో వర్షాలు మళ్లీ ఊపందుకున్నాయి. రానున్న రెండు రోజుల పాటు (ఆగస్టు 24, 25 తేదీల్లో) రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వాతావరణ శాఖ సూచన ప్రకారం, సోమవారం కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి మిగతా..2లో

## శ్రావణమాసం మూడో శుక్రవారం
## కొత్త పార్టీని ప్రకటిస్తా



2

- పార్టీ పేరు, జెండా, విధివిధానాలపై క్లారిటీ ఇచ్చిన విజయసాయిరెడ్డి
- విజయవాడ వేదికగా పూర్తి వివరాలను వెల్లడిస్తానన్న విజయసాయి
- ప్రజల గొంతుక వినిపించేందుకు ప్రతిపక్ష హోదా అక్కర్లేదని వ్యాఖ్య

అమరావతి: తాను కొత్త పార్టీని ప్రారంభించపోతున్నట్టు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

## రైతులే పారిశ్రామికవేత్తలు కావాలి..
# గౌర్మే పాప్‌కార్న్ ఒక విప్లవం

- దేశంలో తొలి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ విత్తనాన్ని అభివృద్ధి చేసిన గౌర్మే సంస్థ
- సీడ్ ను ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు
- 11 ఏళ్లలో 69% మార్కెట్ వాటాతో గౌర్మే అద్భుత విజయం సాధించిందన్న సీఎం
- రైతులను పారిశ్రామికవేత్తలుగా చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం
- ఫుడ్ ప్రాసెసింగ్‌పై యువత దృష్టి పెట్టాలని చంద్రబాబు పిలుపు
- చింతలపూడి పథకం పూర్తి చేసి నూజివీడు రూపురేఖలు మారుస్తామని హామీ



అమరావతి : వ్యవసాయాన్ని కేవలం జీవనోపాధిగా కాకుండా ఒక ఆర్థిక శక్తిగా చూడాలని, రైతులను పారిశ్రామికవేత్తలుగా మార్చాలన్నదే తమ ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలోనే మొట్టమొదటి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాన్ని అభివృద్ధి చేసిన 'గౌర్మే పాప్‌కార్నికా' సంస్థ ఒక వినూత్న విప్లవానికి శ్రీకారం చుట్టిందని ఆయన కొనియాడారు. ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌తో కలిసి నూజివీడు సమీపంలోని ముసునూరులో జరిగిన గౌర్మే సంస్థ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు, కొత్తరకం పాప్ కార్న్ సీడ్ ను ఆవిష్కరించారు. సంస్థ విజయగాథను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళతామని ఆయన ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ఒకప్పుడు మన దేశంలో అమ్ముడైన ప్రతి పాప్‌కార్న్ గింజపై మనం ఖర్చు చేసిన డబ్బులో 70 శాతానికి పైగా బ్రెజిల్, అర్జెంటీనా వంటి దేశాలకు వెళ్లేది. కానీ, గౌర్మే సంస్థ కృషితో ఇప్పుడు ఆ 70 శాతం ఆదాయం మన దేశ రైతులకే దక్కుతోంది. కేవలం 11 ఏళ్లలో ఈ సంస్థ దేశానికి 125 మిలియన్ అమెరికన్ డాలర్ల (దాదాపు రూ.1000 కోట్లకు పైగా) విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసింది. ఇది మనందరికీ గర్వకారణం" అని ప్రశంసించారు. 2014లో ప్రారంభమైన ఈ సంస్థ, నేడు ఆసియాలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ప్రాసెసింగ్ కేంద్రంగా ఎదగడం, 8 రాష్ట్రాల్లో మిగతా..2లో

## ఏపీకి ఉపరాష్ట్రపతి..
## స్వాగతం పలికిన నారా లోకేశ్

- ఏలూరు జిల్లాలో పర్యటిస్తున్న భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్
- దేశంలోనే తొలి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ మొక్కజొన్న విత్తనాన్ని ఆవిష్కరించనున్న ఉపరాష్ట్రపతి
- ఈ కార్యక్రమంలో పాల్గొననున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు
- ఇది రైతులకు మేలు చేకూర్చే కీలక ముందడుగు అన్న మంత్రి నారా లోకేశ్
- ఉపరాష్ట్రపతి రాక సందర్భంగా ఏలూరు, కృష్ణా జిల్లాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు



అమరావతి : భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు. ఏలూరు జిల్లా ముసునూరు మండలంలో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొనేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గన్నవరం విమానా శ్రయంలో మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పాలుపం చుకోనున్నారు. వివరాల్లోకి వెళితే, ముసునూరు మిగతా..2లో

## పాక్ ఆర్మీ చీఫ్‌పై మౌలానా ఫైర్.. 1971 ఓటమిని గుర్తుచేస్తూ తీవ్ర విమర్శలు



2

- పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌పై జేయూఐఎఫ్ నేత ఫజ్లుర్ రెహ్మాన్ ఆగ్రహం
- 1971 యుద్ధ ఓటమిని ప్రస్తావిస్తూ ప్రస్తుత పరిస్థితులపై హెచ్చరిక
- నిరంతర అణచివేత కొత్త భౌగోళిక సరిహద్దులకు దారితీస్తుందని వ్యాఖ్య
- ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే సైన్యం సంబరాలు చేసుకోవడం సరికాదన్న మౌలానా

ఢిల్లీ : పాకిస్థాన్ సైన్యంపై ఆ దేశంలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. జమియత్ ఉలేమా-ఎ-ఇస్లాం

## భారత వారసత్వాన్ని ఎందుకు నాశనం
# చేయాలనుకుంటున్నారు?
## రాహుల్‌పై సీఎం యోగి

- రాహుల్ గాంధీపై యోగి ఆదిత్యనాథ్ ఘాటు విమర్శలు
- మనుస్మృతిపై రాహుల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన యూపీ సీఎం
- రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి భారత సంప్రదాయాలను అవమానిస్తున్నారని ఆరోపణ
- ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్



ఢిల్లీ : కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంట్ లో కీలక రాజ్యాంగబద్ధ పవిలో ఉన్న రాహుల్, ప్రజాస్వామ్య వ్యవస్థతో పాటు భారత సంప్రదాయాలు, సంస్కృతి, వారసత్వాన్ని పదేపదే కించప రుస్తున్నారని ఆరోపించారు. మనుస్మృతిపై రాహుల్ ఇటీవల మహారాష్ట్రలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, మిగతా..2లో

## విజయ్ సర్కార్ భారీ ప్రకటనలు..
# ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు
## మహిళలకు ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం

- ఏడాదికి 3 ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించనున్న తమిళనాడు ప్రభుత్వం
- 2027 సంక్రాంతి నుంచి 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' అమలు
- రూ.2.5 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలకు పథకం వర్తింపు



వివరాలు 2లో..

- ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించిన విజయ్

ఢిల్లీ : తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ సోమవారం పలు కీలక సంక్షేమ పథకాలను ప్రకటించారు.

## జాబ్ నోటిఫికేషన్లు నిల్..
## లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం ఫుల్



2

- తెలంగాణలో 121 కొత్త మద్యం బ్రాండ్లకు నోటిఫికేషన్ జారీ చేయడంపై మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.
- యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే..
- జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వకుండా లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం జారీ చేస్తున్నారంటూ మండిపడ్డారు.

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం కొత్తగా 121 రకాల మద్యం బ్రాండ్లకు నోటిఫికేషన్ ఇవ్వడంపై

## సీఎం రేవంత్‌తో భట్టి విక్రమార్క భేటీ
# కొండా సుస్మిత, చిన్నారెడ్డిల అంశంపై చర్చ!

- లండన్ నుంచి హైదరాబాద్ చేరుకున్న సీఎం రేవంత్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సమావేశం
- తెలంగాణలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం



హైదరాబాద్: : లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిశారు. అమెరికా పర్యటనకు కేంద్రం నిరాకరణ, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. వీటితో పాటు కొండా సుస్మిత, చిన్నారెడ్డిల అంశాలపై మాట్లాడినట్లు తెలిసింది. పెట్టుబడులే లక్ష్యంగా 3 రోజుల పాటు లండన్‌లో పర్యటించిన సీఎం విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకుని భారత్‌కు చేరుకున్నారు. ఈ ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్న ముఖ్యమంత్రికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా చేరుకొని ఘన స్వాగతం పలికారు. మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు : రాజకీయ అంశాలపై హైదరాబాద్ వచ్చిన తర్వాత అన్ని మాట్లాడతానని సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. మూడ్రోజుల లండన్ పర్యటన ముగించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి ఈరోజు ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్నారు. అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించిన అంశంపై బలమైన మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మిగతా..2లో

## 22పై కొత్త కథలు అల్లి ప్రజలను
## భయపెడుతున్న ప్రతిపక్షాలు

- హైదరాబాద్‌లో 22పై అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయంటూ ప్రతిపక్షాలపై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిప్పులు చెరిగారు.
- ఈ అంశంపై కొత్త కథలు అల్లి ప్రజలను భయపెడుతున్నాయని ఆయన మండిపడ్డారు.



హైదరాబాద్, ఆగస్టు 24: హైదరాబాద్‌లో 22ఏపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయంటూ ప్రతిపక్షాలపై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. 22పై కొత్త కథలు అల్లి ప్రజలను భయపెడుతున్నాయని ఆయా పార్టీలపై మండిపడ్డారు. గతంలో రిలాక్స్ ఇచ్చిన వాటికి క్లియరెన్స్ ఇచ్చామని తెలిపారు. నిజమైన (జెన్యూన్‌గా) వాటిలో 98 శాతం రిజిస్ట్రేషన్ చేశామన్నారు. చేయలేనివి చేయలేమని తేల్చి చెప్పామని వివరించారు. అయితే టోల్ ఫ్రీ నంబర్ పని చేయడం లేదంటూ ప్రతిపక్షాలు చేస్తున్న వాదనను మంత్రి పొంగులేటి ఖండించారు. అందులో వాస్తవం లేదని చెప్పారు. ఇప్పటి వరకు ఈ టోల్ ఫ్రీ నంబర్‌కు 1,162 కాల్స్ వచ్చాయని పేర్కొన్నారు. అందులో రిపీటెడ్ కాల్స్ తొలగిస్తే.. 980 వచ్చాయన్నారు. వాటిలో 547 వ్యవసాయానికి అనుబంధమైనవి, 433 వ్యవసాయేతర కాల్స్ అని వివరించారు. రిజిస్ట్రేషన్ కాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొందరు దొంగ జీవోలు, మిగతా..2లో

## శ్రావణమాసం మూడో శుక్రవారం కొత్త పార్టీని ప్రకటిస్తా

ఈ విషయానికి సంబంధించి ఆయన ఈరోజు మరింత క్లారిటీ ఇచ్చారు. శ్రావణమాసం మూడో శుక్రవారం నాడు తన నూతన రాజకీయ పార్టీకి సంబంధించిన పేరు, జెండా, విధివిధానాలు మరియు పూర్తి ప్రణాళికను విజయవాడ వేదికగా అధికారికంగా వెల్లడిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజాసమస్యలపై పోరాడేందుకు, ప్రజల తరఫున గొంతుక వినిపించేందుకు చట్టసభల్లో ప్రత్యేకంగా ప్రతిపక్ష హోదా ఏమీ అవసరం లేదని విజయసాయి వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ మాత్రమే ఏకైక ప్రతిపక్షంగా ఉందని పేర్కొన్నారు. సాధారణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, వారి సమస్యలను నేరుగా సభల వరకు తీసుకెళ్లేందుకు ఒక బలమైన స్వతంత్ర రాజకీయ వేదికను ఏర్పాటు చేయడమే తన లక్ష్యమని తెలిపారు.

## సీఎం రేవంత్‌తో భట్టి విక్రమార్క భేటీ
## కొండా సుస్మిత, చిన్నారెడ్డిల అంశంపై చర్చ!

దేశ ప్రయోజనాల కోసం ఈ విషయంలో అండగా నిలిచిన పార్టీ, నాయకులు, ప్రజలకు కృతజ్ఞతలు అంటూ రాసుకొచ్చారు. రాజకీయ కారణాలతోనే ఆపేశారు : లండన్‌లో షెడ్యూలు ప్రకారం సమావేశాలు, కార్యక్రమాలను ముగించినట్లు సీఎం తెలిపారు. ముందస్తు షెడ్యూలు ప్రకారం బోస్టన్‌కు వెళ్లాల్సి ఉండగా కేంద్ర ప్రభుత్వం రాజకీయ కారణాలతో అమెరికా పర్యటనకు పర్మిషన్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నూతన విద్యావిధానంలో భాగంగా ప్రపంచంలోని అత్యుత్తమ సంస్థలను తెలంగాణకు తీసుకురావడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఐవీలీగ్, ప్రపంచ అత్యున్నత సంస్థల నుంచి విద్య, నైపుణ్యాలు, శిక్షణ పొందాలనే యువత ఆకాంక్షలకు ఈ పర్యటన సమాధానంగా నిలిచేదన్న సీఎం రేవంత్ రెడ్డి దేశ నిర్మాణం, యువత భవిష్యత్తుపై రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలని సూచించారు. తెలంగాణ కాంగ్రెస్ లో నేతల తీరుపై చర్చించి నేడు ఓ నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది.

## 22పై కొత్త కథలు అల్లి ప్రజలను
## భయపెడుతున్న ప్రతిపక్షాలు

మెమోలు తెచ్చి రిజిస్ట్రేషన్ కోసం ఒత్తిడి చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. అలాంటివారిపై కేసులు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి దొంగ జీవోలతో రిజిస్ట్రేషన్ చేసుకోవడం సాధ్యం కాదని మంత్రి పొంగులేటి కుండ బద్దలు కొట్టారు. సిఎస్7, సిఎస్ 14పై దశాబ్దాలుగా వివాదాలు ఉన్నాయని గుర్తు చేశారు. తెర ముందు సామాన్యులను పెట్టి వెనక తమ ఎజెండాను అమలు చేస్తున్నారని అన్నారు. వివాదాస్పద భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పలువురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఖరీదైన కార్లు తీసుకుని సిఎస్7, సిఎస్14 భూములు రిజిస్ట్రేషన్ చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఆ విషయాన్ని లేవనెత్తడంతో వివాదంలో పడ్డాయని వివరించారు. ఆ 811 ఎకరాల భూములపై విచారణకు సిద్ధమా? అని ప్రతిపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. సర్వే నంబర్ 403లో సీఎం రేవంత్ రెడ్డి నివాసం ఉంటుందని అన్నారు. ఆ సర్వేలో1,288 ఎకరాలు ఉండగా రెండు ప్లాట్లు మాత్రమే నిషేధిత జాబితాలో ఉన్నాయని చెప్పారు. అధికారులు చేసిన తప్పిదం వల్ల ఆ సర్వే మొత్తం నిషేధిత జాబితాలోకి వెళ్లితే సరిచేశామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు.

## జాబ్ నోటిఫికేషన్లు నిల్..
## లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం ఫుల్

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వకుండా.. మద్యం బ్రాండ్లకు మాత్రం నోటిఫికేషన్లు జారీ చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'జాబ్ నోటిఫికేషన్లు నిల్.. లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం ఫుల్' అంటూ హరీశ్ రావు ఎద్దేవా చేశారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టకుండా మద్యం వ్యాపారంపై ఎందుకు అంత ఆసక్తి చూపుతోందని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని హరీశ్ రావు పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం లిక్కర్ అమ్మకాలపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రభుత్వ తీరుపై విమర్శలు చేశారు.

### 121 కొత్త మద్యం బ్రాండ్లకు నోటిఫికేషన్

తెలంగాణలో కొత్తగా 121 రకాల మద్యం బ్రాండ్లు అందుబాటులోకి రానున్నట్లు ఆదివారం ప్రకటన వెలువడింది. సుమారు 18 కంపెనీలకు చెందిన మద్యం సరఫరాదారులు ఈ బ్రాండ్లను రాష్ట్రంలో ప్రవేశపెట్టనున్నట్లు ఎక్సైజ్ శాఖ తెలిపింది.

## తెలంగాణలో నేడు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం

అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసి, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఇవి కాకుండా ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ సహా రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని ఐఎండీ తెలిపింది. వర్షం సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్ నగరం, దాని పరిసర ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రత 30 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నదులు, వాగుల సమీపంలో నివసించే వారు మరింత జాగ్రత్తగా ఉండాలని, అనవసర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## విజయ్ సర్కార్ భారీ ప్రకటనలు..
## ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

ఏడాదికి మూడు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించే పథకంతో పాటు ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' పేరుతో గ్యాస్ సిలిండర్ల పథకం అమల్లోకి రానుంది. 2027 సంక్రాంతి నుంచి దీనిని ప్రారంభించనున్నారు. ఏటా రూ.2.5 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది. సుమారు 1.30 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. అర్హులైన కుటుంబాలు కొనుగోలు చేసే మూడు గ్యాస్ సిలిండర్ల ఖర్చును నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. ఈ పథకానికి ఏటా సుమారు రూ.4,000 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులతో గ్యాస్ కొరత, ధరల పెరుగుదల కుటుంబాలపై అదనపు భారాన్ని మోపాయని విజయ్ తెలిపారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం పరిధిని ప్రభుత్వం విస్తరించింది. ఇకపై సాధారణ బస్సులతో పాటు ఎక్స్‌ప్రెస్, ఎల్ఎస్ఎస్, డీలక్స్ బస్సుల్లోనూ మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. జిల్లాల మధ్య నడిచే బస్సుల్లోనూ ఈ సదుపాయం కల్పించనున్నారు. 'మైత్రి పయనం' పేరుతో అక్టోబర్ 2 నుంచి ఈ విస్తరణ అమల్లోకి వస్తుంది. ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు విజయ్ ప్రకటించారు. చెన్నై సమీపంలోని పరందూర్ విమానాశ్రయ ప్రాజెక్టుపై విజయ్ మరోసారి తన వ్యతిరేకతను స్పష్టం చేశారు. ప్రాజెక్టుతో ప్రభావితమయ్యే కుటుంబాల పక్షాన నిలుస్తామని చెప్పారు. ప్రత్యామ్నాయ ప్రాంతాలను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. ప్రస్తుత మీనంబాక్కం, చెన్నై విమానాశ్రయంలోని కొత్త టెర్మినల్-5 నిర్మించనున్నట్లు కూడా ప్రకటించారు.


## పాక్ ఆర్మీ చీఫ్‌పై మౌలానా ఫైర్..
## 1971 ఓటమిని గుర్తుచేస్తూ తీవ్ర విమర్శలు



(జేయూఐ-ఎఫ్) చీఫ్ మౌలానా ఫజ్లుర్ రెహ్మాన్, ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌పై ఘాటు విమర్శలు గుప్పించారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్ ఎదుర్కొన్న పరాభవాన్ని గుర్తుచేస్తూ, సైన్యం తీరును ఆయన తూర్పారబట్టారు. పెషావర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఫజ్లుర్ రెహ్మాన్ మాట్లాడుతూ, దేశంలో నిరంతర అణచివేత, రక్తపాతం కొనసాగితే నూతన భౌగోళిక సరిహద్దులు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సామాన్య ప్రజలు అష్టకష్టాలు పడుతుంటే, సైన్యం ప్రగల్భాలు పలకడం ఎంతమాత్రం సరికాదని ఆయన మండిపడ్డారు. 1971 యుద్ధానికి ముందు నాటి ఆర్మీ చీఫ్ యాహ్యా ఖాన్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. "మేము శత్రువులతో పర్వతాల్లో, ఎడారుల్లో, వీధుల్లో పోరాడతాం. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు" అని యాహ్యా ఖాన్ నాడు అన్నారని, కానీ చివరకు పాకిస్థాన్ సైన్యం ఘోర పరాజయాన్ని మూటగట్టుకుందని రెహ్మాన్ ఎద్దేవా చేశారు. భారత్‌తో కేవలం 13 రోజుల పాటు జరిగిన ఆ యుద్ధం ఫలితంగానే బంగ్లాదేశ్ ఆవిర్భవించిందని, 1971 డిసెంబర్ 16న సుమారు 93,000 మంది పాకిస్థాన్ సైనికులు భారత దళాల ఎదుట లొంగిపోయారని ఆయన గుర్తుచేశారు. నాటి పరిస్థితులకు, నేటికీ పెద్దగా వ్యత్యాసం లేదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే సైన్యం సంబరాలు చేసుకోవడం భావ్యం కాదని ఫజ్లుర్ రెహ్మాన్ అభిప్రాయపడ్డారు.

### మొదటి పేజి తరువాయి

17,500 మంది రైతులతో 40,000 ఎకరాల్లో సాగు చేస్తూ దేశంలోని 3,400 సినిమా థియేటర్లకు పాప్‌కార్న్‌ను సరఫరా చేయడం అసాధారణ విజయమని కొనియాడారు. సంస్థ ఎండీ పట్టాభిరామారావు గారి కుటుంబానికి వ్యాపార దక్షత, రైతులను ఆదుకునే వారసత్వం ఉన్నాయని గుర్తుచేశారు. వ్యవసాయ రంగంలో విలువ జోడింపు (ఖుశ్రీబవ ాాంఎంఠ్ఆశీఞ) ప్రాధాన్యతను వివరిస్తూ, "ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా, అరటి, మామిడి, మిరప, పసుపు, పామాయిల్ వంటి ఎన్నో వాణిజ్య పంటలు పండుతున్నాయి. అయితే, వాటిని ప్రాసెస్ చేసి, బ్రాండ్ సృష్టించి అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లినప్పుడే రైతు రాజుగా ఎదుగుతాడు. గౌర్మే సంస్థ పొలం నుంచి వినియోగదారుడి వరకు ట్రేసబిలిటీతో ఒక పక్కా వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇదే మోడల్‌ను రాష్ట్రంలోని ఇతర పంటలకు కూడా వర్తింపజేయాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రం నుంచి ఎగుమతి అవుతున్న ఆక్వా ఉత్పత్తుల్లో కేవలం 10 శాతం మాత్రమే ప్రాసెస్ అవుతోందని, దీనిని 60-70 శాతానికి పెంచగలిగితే ఉపాధి అవకాశాలు, విదేశీ మారక ద్రవ్యం భారీగా పెరుగుతాయని




విశ్లేషించారు. రాష్ట్రంలో నీటి భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో 52 శాతం వర్షపాతం లోటు ఏర్పడింది. అయినప్పటికీ, గతంలో నిర్మించిన పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి రైతులను కొంతవరకు ఆదుకోగలిగాం. నూజివీడు ప్రాంత భవిష్యత్తును మార్చే చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును న్యాయపరమైన అడ్డంకులు తొలగించి త్వరలోనే పూర్తి చేస్తాం. దశాబ్దాల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ఈ ఆగస్టు 31న జాతికి అంకితం చేస్తున్నాం. పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నీటిని అందిస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు. దేశంలోని నదుల అనుసంధానం ఆవశ్యకతను నొక్కిచెబుతూ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ ఆశయానికి మద్దతునివ్వడం అభినందనీయమన్నారు. "గోదావరి, కృష్ణా, తుంగభద్ర, పెన్నా, కావేరి నదులను అనుసంధానిస్తే నాలుగు దక్షిణాది రాష్ట్రాల నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయి. ఇదే స్ఫూర్తితో గంగ-బ్రహ్మపుత్ర నదుల నీటిని కూడా సద్వినియోగం చేసుకోగలిగితే దేశ భవిష్యత్తు అప్రతిహతంగా ముందుకు సాగుతుంది" అని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, పది మందికి ఉద్యోగాలు ఇచ్చే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. టెక్నాలజీని వ్యవసాయంతో అనుసంధానించి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోకి వస్తే ఆకాశమే హద్దుగా రాణించవచ్చని సూచించారు. గౌర్మే సంస్థ చూపిన 'అవుట్ ఆఫ్ బాక్స్' ఆలోచనా విధానం రాష్ట్రంలోని యువతకు స్ఫూర్తిదాయకమని, ఇలాంటి వినూత్న స్టార్టప్‌లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకి ఉపరాష్ట్రపతి.. స్వాగతం పలికిన నారా లోకేశ్

### మొదటి పేజి తరువాయి

గ్రామంలోని గౌర్మెట్ పాప్‌కార్న్ పరిశ్రమ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా, ఆ సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన దేశంలోనే మొట్టమొదటి నాన్-జీఎంఓ (జన్యుపరంగా మార్పు చేయని) పాప్‌కార్న్ మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాన్ని ఉపరాష్ట్రపతి లాంఛనంగా ఆవిష్కరిస్తారు. అనంతరం పాప్‌కార్న్ సాగు చేస్తున్న మొక్కజొన్న రైతులను సత్కరించనున్నారు. వ్యవసాయ రంగంలో ఇది ఒక ముఖ్యమైన ఆవిష్కరణగా భావిస్తున్నారు. ఈ పర్యటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఏలూరుకు స్వాగతం పలకడం ఆనందంగా ఉందని తెలిపారు. "రైతుల కోసం ఆవిష్కరణలు, వారికి మరింత విలువను సృష్టించే దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు" అని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి స్వయంగా కార్యక్రమ ప్రాంగణాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఉపరాష్ట్రపతి భద్రతా సిబ్బంది, ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి, ఏలూరు రేంజ్ ఐజీపీ జీవీజీ అశోక్ కుమార్, ఏలూరు, కృష్ణా జిల్లాల ఎస్పీలతో కూడిన ఉన్నత స్థాయి బృందం అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్ సమావేశం నిర్వహించి భద్రతను సమీక్షించింది. ఉపరాష్ట్రపతి ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని,



అక్కడి నుంచి రోడ్డు మార్గంలో ముసునూరుకు ప్రయాణమయ్యారు.

## ఒకేసారి వస్తున్న రైళ్లు - ఔటర్ల వద్దే పడిగాపులతో ప్రయాణికులకు నరకం

### మొదటి పేజి తరువాయి

ఒకే సమయంలో రైళ్లు వస్తున్నాయి. లేదా కేవలం ఒకట్రెండు నిమిషాల వ్యవధిలో వేర్వేరు రైళ్లు వచ్చేలా షెడ్యూల్ చేశారు. దీనివల్ల ప్రయాణికులకు తీవ్ర అవాంతరాలు ఏర్పడుతున్నాయి. ముందు వచ్చిన రైలుకు ప్లాట్‌ఫారమ్ ఇస్తే, వెనుక వచ్చిన రైళ్లు ఔటర్ సిగ్నళ్ల వద్దనే నిరీక్షించాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. ఒక్క నిమిషం వ్యవధిలోనే రాకపోకలు : ప్రధాన స్టేషన్లలో రైళ్ల రాకపోకల షెడ్యూల్ అస్తవ్యస్తంగా మారింది. ఇతర ఓవర్ ల్యాపింగ్ రైళ్లతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఉదాహరణకు సికింద్రాబాద్-అనకాపల్లి ఎక్స్‌ప్రెస్ (17043) సోమవారం తెల్లవారుజామున 3.29 గంటలకు గుంటూరు స్టేషన్‌కు చేరుకోవాలి. సరిగ్గా ఒక్క నిమిషం వ్యవధిలో ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ (18464) 3.30 గంటలకు రావాలి. సికింద్రాబాద్-నహర్‌లాగూన్ (07046) మధ్యాహ్నం 1.20 గంటలకు గుంటూరు స్టేషన్ నుంచి నిష్క్రమించాల్సి ఉంది. సరిగ్గా అదే సమయానికి (మధ్యాహ్నం 1.20 గంటలకు) మార్కాపురం-తెనాలి మెము (67239) చేరుకోవాలి. ఇలాంటి షెడ్యూళ్ల వల్ల ఏ రైలుకు ఎక్కడ ప్లాట్‌ఫారమ్ ఇవ్వాలో తెలియక సిబ్బంది సైతం తలలు పట్టుకుంటున్నారు. ఒకే సమయానికి క్రాసింగ్‌లు : కాకినాడ-ఎల్‌టీటీ



ఎక్స్‌ప్రెస్ (17221) మధ్యాహ్నం 1.40 గంటలకు స్టేషన్ నుంచి బయలుదేరుతుంది. కటిహార్-యశ్వంత్‌పూర్ (06752) రైలు సరిగ్గా 1.40 గంటలకే స్టేషన్‌లోకి రావాల్సి ఉంది. చర్లపల్లి-నాగర్‌కోయిల్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ (16358-శనివారం), డోన్-గుంటూరు ప్యాసింజర్ (17227-రోజువారీ) రైళ్లు రెండూ సరిగ్గా మధ్యాహ్నం 2 గంటలకు గుంటూరు జంక్షన్‌కు చేరుకునేలా షెడ్యూల్ చేశారు. ఒకే సమయంలో రెండు రైళ్లు రావడం వల్ల ఒక రైలుకు ప్లాట్‌ఫారమ్ ఇస్తే, మరొక రైలును ఔటర్ సిగ్నల్ వద్ద నిలిపేయాల్సి వస్తోంది. దీంతో ఆయా రైళ్లలోని ప్రయాణికులు చాలాసేపు వేచి ఉండాల్సి వస్తోంది. ఒకేసారి మూడు రైళ్లు : రెండు రైళ్లు ఒకేసారి రావడమే కష్టం అనుకుంటే, ఏకంగా మూడు రైళ్లకు ఒకే సమయాన్ని కేటాయించారు. సిల్చార్-చర్లపల్లి (15646-శుక్రవారం), చర్లపల్లి-అగర్తల (17031-సోమవారం), నరసాపురం-హుబ్లి అమరావతి ఎక్స్‌ప్రెస్ (17225-రోజువారీ) రైళ్లు ఒకే సమయానికి నమోదు కావడం గమనార్హం. ఈ మూడు రైళ్లు ఉదయం 9.05 గంటలకు వచ్చి 9.10 గంటలకు బయల్దేరేలా సమయం ఇచ్చారు. రోజువారీ మెము రైళ్ల పరిస్థితీ ఇంతే. రేపల్లె-గుంటూరు (67234), నరసాపురం-గుంటూరు (67247) ప్యాసింజర్ రైళ్లు రాత్రి 7.55 గంటలకు ఒకేసారి గుంటూరు జంక్షన్ చేరుకునేలా షెడ్యూల్ వేశారు. అర్ధరాత్రి కూడా ఆగని తిప్పలు : పగటి పూటే కాదు రాత్రి వేళల్లో కూడా ఈ ఓవర్ ల్యాపింగ్ సమస్య వేధిస్తోంది. చర్లపల్లి-తిరుచిరాపల్లి ఎక్స్‌ప్రెస్ (17077) బుధవారం రాత్రి 11.50 గంటలకు స్టేషన్‌కు వస్తుంది. 12 గంటలకు బయల్దేరుతుంది. సరిగ్గా అదే సమయంలో విశాఖపట్నం దురంతో (22204) రాత్రి 11.53 గంటలకు వచ్చి 11.55 గంటలకు వెళ్తుంది. ఈ రెండు రైళ్ల రాకపోకల మధ్య ఉన్న గ్యాప్ కేవలం నిమిషాలే. స్టేషన్లలో ప్లాట్‌ఫారమ్‌లు ఖాళీ లేక ఔటర్ వద్ద రైళ్లను ఆపేస్తుండటంతో గమ్యస్థానాలకు చేరుకోవడంలో జాప్యం జరుగుతోంది. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి, రైళ్ల షెడ్యూళ్లలో ఉన్న లోపాలను సరిదిద్దాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## భారత వారసత్వాన్ని ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారు?'
## రాహుల్‌పై సీఎం యోగి ఫైర్

### మొదటి పేజి తరువాయి

మనువు గురించి తెలుసుకోవాలంటే ప్రాచీన భారతీయ గ్రంథాలను చదవాలని సూచించారు. ఉత్తర్ ప్రదేశ్ లోని రాయ్ బరేలీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'ఇటీవల మహారాష్ట్రలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను గురించి చెబుతున్నా. మహిళలు మనుస్మృతి సంకెళ్ల నుంచి బయటపడాలని రాహుల్ పిలుపునిచ్చారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్‌కు రాజ్యాంగబద్ధమైన బాధ్యతలు ఉన్నాయి. కేవలం రాహుల్ గాంధీగా ఆయనపై దేశ ప్రజలకు పెద్దగా అంచనాలు లేవు. అయితే ప్రతిపక్ష నేత హోదాలో మాత్రం ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతగా వ్యవహరించాల్సి ఉంటుంది. మీరు భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రమాణం చేశారు. కానీ భారత సంప్రదాయాలు, వారసత్వాన్ని అవమానించడం మీ జన్మహక్కుగా భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. మనుస్మృతిపై వ్యాఖ్యలు చేసే ముందు ప్రాచీన భారతీయ సాహిత్యాన్ని అధ్యయనం చేయాలి. మనువు గురించి తెలుసుకోవాలంటే అథర్వవేదం, శతపథ బ్రాహ్మణం, మత్స్య పురాణం వంటి గ్రంథాలను చదవాలి. మనువు, భారతీయ సంప్రదాయాలపై పూర్తి అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేయడం సరికాదు.

**యోగి ఆదిత్యనాథ్, ఉత్తర్ ప్రదేశ్ సీఎం**

**ఎమర్జెన్సీపై వ్యాఖ్యలు**

రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటాన్ని కూడా సీఎం యోగి తప్పుపట్టారు. 1975లో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీని ప్రస్తావిస్తూ, ఆ పార్టీ చరిత్రను గుర్తు చేశారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేత వ్యవహరిస్తున్న తీరు అందుకు భిన్నంగా ఉందని విమర్శించారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు యూపీని, విదేశాలకు వెళ్తే భారత్‌ను కించపరిచేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఉగ్రవాదంపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా దేశ వ్యతిరేక శక్తులకు ప్రోత్సాహం ఇచ్చేలా ఉన్నాయని విమర్శించారు. అయోధ్యలో శ్రీరాముడి ఉనికినే కాంగ్రెస్ ప్రశ్నించిందని ఆరోపిస్తూ, ఆ పార్టీ వైఖరిని తప్పుపట్టారు.

### జంతర్ మంతర్ ఘటనపైనా ప్రస్తావన

ప్రధాని నరేంద్ర మోదీపై జంతర్ మంతర్ వద్ద ఓ యువతి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు ప్రచారమైన వివాదాన్ని కూడా సీఎం యోగి ప్రస్తావించారు. అయితే ఆ యువతి, ఆమె తల్లి తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పారని తెలిపారు. 'రాజకీయ విమర్శలకు కూడా కొన్ని హద్దులు ఉండాలి. అర్బన్ నక్సల్స్ చేతిలో దేశ యువత భవిష్యత్తును ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారు? భారత వారసత్వాన్ని ఎందుకు ధ్వంసం చేయాలనుకుంటున్నారు? దేశ భవిష్యత్తును ఎందుకు ప్రమాదంలోకి నెట్టాలనుకుంటున్నారు? ప్రతిపక్ష నేతగా రాహుల్ పార్లమెంట్‌లో నిర్మాణాత్మక పాత్ర పోషించాలని దేశం ఆశించింది. కానీ ఆ అవకాశాన్ని ఆయన వృథా చేసుకున్నారు. అమేథీ,



రాయ్ బరేలీ ప్రాంతాల ప్రజలు గాంధీ కుటుంబానికి మద్దతు ఇస్తున్నాయి. అయినప్పటికీ ఆ కుటుంబ రాజకీయాల కారణంగా ఆ ప్రాంతం గుర్తింపు సంక్షోభం ఎదుర్కొంటోంది' అని యోగి ఆరోపించారు. ఇటీవల ఛత్రోం కీ గూంజ్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, సాంప్రదాయ సమాజంలో మహిళలను కేవలం కూతురు, భార్య లేదా తల్లి అనే మూడు బాక్సులకే పరిమితం చేసే ధోరణి ఉందని విమర్శించారు. ఆ పాత్రల్లో తప్పు లేనప్పటికీ, మహిళల గుర్తింపు కేవలం వాటికే పరిమితం కాకూడదని స్పష్టం చేశారు. . మహిళలు తమ గుర్తింపును తామే చాటుకోవాలని, ఎవరికీ తలవంచకుండా హక్కుల కోసం గళం విప్పాలని పిలుపునిచ్చారు. పితృస్వామ్య భావజాలాన్ని ధైర్యంగా ఎదుర్కొని తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలన్నారు.

## భారత ఈవీఎంలకు ఇంటర్నెట్, బ్లూటూత్, వైఫై కనెక్టివిటీ లేదు: సీఈసీ జ్ఞానేశ్ కుమార్

**దేశ భవిష్యత్తుకు యువతే ప్రధానం- సరైన అవగాహనతో ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం**

**సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు**

భారత ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల(ఈవీఎం) గురించి భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఈవీఎంలను ప్రభుత్వ రంగ సంస్థలే తయారు చేస్తాయని, వీటికి ఇంటర్నెట్ , బ్లూటూత్ , వైఫై కనెక్టివిటీ లాంటి సదుపాయాలు ఏవీ ఉండవని స్పష్టం చేశారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తన రెండు రోజుల పర్యటనలో భాగంగా, సోమవారం లఖ్ నవూలోని చారిత్రాత్మక కాల్విన్ తాలూక్ దార్ కాలేజీ విద్యార్థులతో ముచ్చటించారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంల విశ్వసనీయం, యువ ఓటర్ల ప్రాధాన్యత గురించి వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఈవీఎంల భద్రతకు సంబంధించి విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. "దేశంలో ఎన్నికల ప్రక్రియ కోసం ఉపయోగించే ఈవీఎంలను ప్రభుత్వ రంగ కంపెనీలే ఉత్పత్తి చేస్తాయి. వీటికి ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉండదు. అలాగే బ్లూటూత్ , వైఫై కనెక్షన్ లేదా ఇతర వైర్ లెస్ టెక్నాలజీలతో అనుసంధానం ఉండదు" అని జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రస్తుత సోషల్ మీడియా కాలంలో, విద్యార్థులు ఏదైనా సమాచారాన్ని నమ్మే ముందు, లేదా ఇతరులతో దాన్ని పంచుకునే ముందు, కచ్చితంగా దాని మూలాలను, ప్రామాణికతను సరిచూసుకోవాలని సీఈసీ సూచించారు.

### చిన్ననాటి జ్ఞాపకాలు

ఈ సందర్భంగా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ 1979లో తాను విద్యార్థిగా ఉన్న రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తన జీవిత ప్రయాణాన్ని తీర్చిదిద్దడంలో తన పాఠశాల ఉపాధ్యాయులు ఎంతటి ముఖ్యమైన పాత్ర పోషించారో చెప్పారు. తాను అమెరికా వెళ్లడానికి సిద్ధమవుతున్న రోజులను కూడా ఆయన గుర్తు చేసుకున్నారు. తన తల్లి కోరిక, మాతృభూమిపై ఉన్న మక్కువ కారణంగా తాను భారతదేశంలో ఉండి ప్రజాసేవ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆ తర్వాత తాను సివిల్ సర్వీస్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్ ) కేరళ కేడర్ లో చేరారని చెప్పారు. ప్రజాసేవలో భాగంగా తన ప్రయాణం చివరకు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ప్రధాన ఎన్నికల కమిషనర్ అయ్యేలా చేసిందని ఆయన పేర్కొన్నారు.

ఇదొక భారీ టాస్క్

భారతదేశ ఎన్నికల ప్రక్రియ గురించి కూడా సీఈసీ కీలక వ్యాఖ్యలు చేశారు. మన దేశంలో దాదాపు 100 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న ఓటర్ల కోసం ఎన్నికలు నిర్వహించడం ఒక భారీ టాస్క్ అని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు వీలుగా పెద్ద సంఖ్యలో అధికారులు, ఉద్యోగాలు రాత్రింబవళ్లు శ్రమిస్తారని ఆయన తెలిపారు. యువత ఈ ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326ను ప్రస్తావిస్తూ, 18 ఏళ్లు నిండిన విద్యార్థులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని జ్ఞానేశ్ కుమార్ కోరారు. ఎన్నికల సంఘం తన డిజిటల్ ప్లాట్ ఫారమ్ ల ద్వారా ఓటర్ల నమోదు కోసం వీలు కల్పిస్తోందని ఆయన వివరించారు. యువత కోసం ఓటర్లుగా మారడమే కాకుండా, తమ కుటుంబ సభ్యులను, స్నేహితులను కూడా ఎన్నికల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని ఆయన సూచించారు. "దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తుకు యువత అత్యంత కీలకమైన శక్తి. వారు అవగాహనతో ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటే, ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది" అని అన్నారు.

యూపీ అసెంబ్లీ ఎన్నికల వేళ

2027లో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించడం, పారదర్శకత పెంపొందించడమే లక్ష్యంగా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలోని భారత ఎన్నికల సంఘం ప్రతినిధి బృందం సోమవారం లఖ్ నవూకు వెళ్లింది.

# విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అందుకునేలా ప్రోత్సహించాలి

అనంతపురం, ఆగస్టు 24 :( అనంత సూర్య): ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తమ వంతు బాధ్యతగా విద్యార్థులను విలువలతో కూడిన విద్యను అందుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 8 లీప్ (రాజుగారా) పాఠశాలలకు చెందిన హెడ్మాస్టర్లు, మండల విద్యాశాఖ అధికారులు, ఉన్న ఎక్స్పర్ట్ టీచర్లకు బెంగళూరు నుంచి వచ్చిన ×రా ప్రతినిధులు, విలువల బడి ప్రతినిధి లెనిన్ బాబు అవగాహన కల్పించారు. లీప్ పాఠశాలలకు ఎలాంటి ఇన్ఫ్రా సౌకర్యాలు కావాలి, ల్యాబ్ లు, సాంకేతిక పరికరాలు, ఆధునిక సౌకర్యాలు, క్రీడా సౌకర్యాలు, సాంకేతిక విద్యను బోధించడానికి కావలసిన పరికరాలు వంటి వివరాలు హెడ్మాస్టర్లను అడిగి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థుల్లో చదువుపట్ల అవగాహన



పెంపొందించడం, సాంకేతిక అంశాలను విద్యార్థులకు పరిచయం చేయడం, సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించడం, మినిమం లెవెల్స్ విద్యార్థుల్లో పెంపొందించడం ఎలా వంటి అంశాల మీద అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెడ్మాస్టర్లు మరియు మండల విద్యాశాఖ అధికారులు తమ పాఠశాలగా భావించి విద్యార్థులను తీర్చిదిద్దాలని, లీప్ పాఠశాలలు అంతర్జాతీయ ప్రమాణాలతో మంగళగిరి నియోజకవర్గంలోని నిడమానూరులో తయారుచేసిన విధంగా మన జిల్లాలో 8 లీప్ స్కూల్స్ అత్యుత్తమంగా తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని తెలియజేశారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తమ వంతు బాధ్యతగా విద్యార్థులను విలువలతో కూడిన విద్యను అందుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గంలోని నిడమానూరు లీప్ పాఠశాలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దిన విధంగా మన అనంతపురం జిల్లాల్లో పైన పేర్కొన్న ఎనిమిది లీప్ పాఠశాలలను తీర్చిదిద్దుతామని డీఈఓ ఆయుబ్ హుస్సేన్, ఏపిసి శైలజ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఈఓలు శ్రీనివాసరావు, లక్ష్మన్న, సమగ్ర శిక్ష సీఎంవో చంద్రశేఖర్, అలెస్కో రామచంద్ర, ఏపీవో నారాయణస్వామి, 8 మండలాల 1, 2 ఎంఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన నూతన ఎమ్మెల్సీ.



అనంతపురం ,ఆగస్టు 24:( అనంత సూర్య): ఇటీవల నూతనంగా గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యురాలు (ఎమ్మెల్సీ) గా ఎన్నికైన శ్రీమతి దలవాయి రమాదేవి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా అభివృద్ధికి సంబంధించి పలుఅంశాలపై చర్చించారు. జిల్లా ను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు సమన్వయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్సీ శ్రీమతి దళవాయి రమాదేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణలను సద్వినియోగపరుచుకోవాలి. - ఆర్డిఓ ఆనంద్ కుమార్

పెనుకొండ ఆగస్టు 24:( అనంత సూర్య): స్థానిక పెనుగొండలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐదు రోజులపాటు సోలార్ స్కిల్లింగ్ పై శిక్షణ తీసుకున్న 30 మంది యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణ సర్టిఫికెట్లను ప్రధానం చేయడం. ఈ శిక్షణలో కియా ఇండియా వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో యునైటెడ్ వే, మరియు జిల్లా స్కిల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు శిక్షణలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ గారు మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సహకారంతో మరియు కియా ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ భాగంగా యువతీ యువకులకు ఐదు రోజులపాటు సోలార్ స్కిల్లింగ్ పై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణను ఉపయోగించుకొని ఉపాధి అవకాశాలు పొందాలని తెలియజేశారు. అదేవిధంగా రెగ్యులర్ గ్రాడ్యుయేషన్ తో పాటుగా , యువతీ యువకులు వారి స్కిల్ సెట్స్ ని పెంపొందించుకోవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల జిల్లా అధికారి నాగరాజ, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ శశికళ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లు, స్తంభాలు మార్చండి

అనంతపురం, ఆగస్టు 24 అనంత సూర్య : నగరంలోని కొన్ని కాలనీల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లు, స్తంభాలను వెంటనే మార్చాలని విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన విద్యుత్ శాఖ అధికారులు రమేష్, శ్రీనివాసరావు, ఏఈలతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో విద్యుత్ శాఖకు సంబంధించిన పెండింగ్ పనులు, కొత్తగా మంజూరైన పనుల గురించి చర్చించారు. పెండింగ్ పనులకు నిర్దిష్ట గడువు నిర్ణయించి పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయాలని, రోడ్డు విస్తరణలు, కొత్త



లేఅవుట్లు, అభివృద్ధి పనులకు అనుగుణంగా స్తంభాల మార్పులు చేయాలని సూచించారు. తక్కువ ఎత్తులో, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను సరిచేయాలన్నారు. అధిక లోడ్ ఉన్న ప్రాంతాలను గుర్తించి సామర్థ్యం పెంపు, అంతరాయాలు లేకుండా చూడాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన రహదారులు, కాలనీలు, ముఖ్య కూడళ్లలో పనిచేయని స్ట్రీట్ లైట్ల మార్చాలన్నారు. నియోజకవర్గంలో విద్యుత్ శాఖకు అందుతున్న ప్రజా ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించే వ్యవస్థ ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల ఇళ్లపై సోలార్ ఏర్పాటు ఎంత వరకు వచ్చిందని ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు కారణాలు తెలుసుకుని త్వరగా పరిష్కరించాలని.. వీలైనంత ఎక్కువ మంది సబ్సిడీపై వచ్చే సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా చూడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశించారు.

# వాటర్ స్పోర్ట్స్‌లో పీవీకేకే ఎన్‌సీసీ క్యాడెట్ ప్రతిభ

అనంతపురం, ఆగస్టు 24 అనంత సూర్య : పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురానికి చెందిన ఎన్‌సీసీ క్యాడెట్ పి.సింధు హిమాచల్ ప్రదేశ్‌లోని



కాంగ్రా జిల్లా పొంగ్ డ్యామ్ రీజినల్ వాటర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక వాటర్ స్పోర్ట్స్ కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు. 2026 ఆగస్టు 11 నుంచి 20వ తేదీ వరకు జరిగిన ఈ శిక్షణను అటల్ బిహారీ వాజ్‌పేయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్, అలైడ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో, డైరెక్టరేట్ జనరల్ ఎన్‌సీసీ, న్యూఢిల్లీ ప్రాయోజకత్వంతో నిర్వహించారు. ఈ శిక్షణలో స్విమ్మింగ్, కయాకింగ్, కానోయింగ్, సెయిలింగ్, రివర్ క్రాసింగ్, ట్రెక్కింగ్ తదితర వాటర్ స్పోర్ట్స్, సాహస క్రీడల్లో క్యాడెట్ సింధు శిక్షణ పొందారు. ఈ సందర్భంగా క్యాడెట్ పి.సింధును కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. కె.మనోహర్ రెడ్డి, మిస్టర్ అనురాగ్, ఎన్‌సీసీ సీటీఓ బి.సురేష్ తదితరులు అభినందించారు. ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సాహస స్ఫూర్తి, దేశ సేవా భావనను పెంపొందించేందుకు కళాశాల నిరంతరం ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఎన్‌సీసీ క్యాడెట్లను ఇటువంటి ప్రతిష్ఠాత్మక శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న కళాశాల యాజమాన్యానికి క్యాడెట్ సింధు కృతజ్ఞతలు తెలిపారు.

# కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శించిన పరిటాల సునీత

అనంతపురం, ఆగస్టు 24 అనంత సూర్య : రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ మల్లికార్జున కుటుంబాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పరామర్శించారు. మండలంలోని రామినేపల్లి సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఈ నెల 19న కానిస్టేబుల్ చిరుతల మల్లికార్జున (37) ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా.. ప్రమాదానికి గురై మరణించారు. రాప్తాడు పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే సునీత మల్లికార్జున ఇంటికి వెళ్లారు. అతని భార్య, కుమారుడు, కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. విధి నిర్వహణలో ఎంతో చిత్తశుద్ధిగా ఉండే మల్లికార్జున ఇలా చిన్న వయసులోనే మరణించడం చాలా బాధాకరమన్నారు. అధైర్యపడద్దని.. మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా పని చేయండి

అనంతపురం, ఆగస్టు 24 అనంత సూర్య : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచన మేరకు స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా పని చేయాలని అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు, రెవెన్యూ, విద్యా, విద్యుత్, వ్యవసాయశాఖలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అందరికీ గృహాలు, ఇంటింటికి కొళాయి, పీఎంఏవై-జే కింద వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు, సూక్ష్మ సాగునీటి విస్తీర్ణం, ఉద్యాన పంటల విస్తీర్ణం, పాడి పరిశ్రమ అభివృద్ధి వంటి అంశాల గురించి చర్చించారు. ఇందులో ఆయా కార్యక్రమాల పురోగతి ఎలా ఉంది.. భవిష్యత్ లో ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై శిక్షణ ఇచ్చారు. మరోవైపు పీజీఆర్ఎస్ కార్యక్రమంపై ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇప్పటి వరకు నమోదైన ఫిర్యాదులు, వాటిలో గడువులోపు పరిష్కరించినవి, ఇంకా పరిష్కరించాల్సిన, పెండింగ్ లో ఉన్నఫిర్యాదుల గురించి చర్చించారు. అయితే మనకు వస్తున్న ఫిర్యాదులన్నీ ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు. వాస్తవంగా ప్రతి సోమవారం, లేదా మేము శుక్రవారం నిర్వహించే గ్రీవెన్స్ లలో ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని.. ప్రతి ఫిర్యాదును



ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. అత్యధిక ఫిర్యాదులు రెవెన్యూ, పంచాయతీరాజ్, ఫించన్ల కోసం వచ్చినట్టు సమాచారం ఉందన్నారు. ఇంకా ఎక్కువ స్థాయిలో ఫిర్యాదులు ఉంటున్నాయన్నారు. ఈ గణాంకాలను కేవలం ఫిర్యాదుల సంఖ్యగా చూడొద్దన్నారు. ఇవి కొందరి భవిష్యత్ కు సంబంధించినవి కూడా ఉంటాయన్నారు. పీజీఆర్ఎస్ డేటాను ఉపయోగించి, పదే పదే వస్తున్న ఒకే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. పాఠశాలల్లో భవనాలు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అదేవిధంగా వైద్యం, వ్యవసాయం, సంక్షేమ పథకాలు తదితర శాఖల్లో ప్రజలకు అందాల్సిన సేవల గురించి పర్యవేక్షించాలన్నారు. మన లక్ష్యం ప్రజలకు మెరుగైన పాలన, వేగవంతమైన సేవలు, సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడమేనని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా బండారు శంకర్




అనంతపురం, ఆగస్టు 24, అనంతసూర్య : ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘం అయిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా బండారు శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాదులో నిన్న జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. బండారు శంకర్ 1996 లో ఎమ్మార్పీఎస్ ఉద్యమంలోకి ప్రవేశించి, విద్యార్థి దశ నుండి ఎమ్మార్పీఎస్‌లో కీలకపాత్ర పోషించారు. తొలిసారిగా 1997లో పుట్లూరు మండలం మాదిగ కళామండలి కన్వీనర్‌గా, 1998లో మాదిగ విద్యార్థి సమాఖ్య తాడిపత్రి తాలూకా కో-కన్వీనర్‌గా పని చేశారు. 1998లో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం హైదరాబాదులో మందకృష్ణ మాదిగ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సమయంలో ఆయనకు మద్దతుగా తాడిపత్రి తహశీల్దార్ కార్యాలయం ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్యా ప్రయత్నం చేసుకొని, 11 రోజుల పాటు హైదరాబాదు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రాణాలతో బయటపడ్డారు. 1998 నుండి 2002 వరకు ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. తర్వాత 2002లో టీచర్‌గా ఎంపికై, 2002 నుండి 2007 వరకు మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పని చేశారు. 2007 నుండి 2011 వరకు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా, 2011 నుండి 2014 వరకు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా, 2014 నుండి 2021 వరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 2021 నుండి 2026 వరకు జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శిగా సంఘం అభివృద్ధి కోసం పని చేశారు. ప్రస్తుతం మంద కృష్ణ మాదిగ ఆశీస్సులతో రాష్ట్ర అధ్యక్షునిగా నియమించబడ్డారు. ఈ క్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లావ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో ఎంఈఎఫ్ సంఘాన్ని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి మాదిగ ఉద్యోగులను సమీకరించి యువ ఉద్యోగులతో కమిటీలు నిర్మాణం చేశారు. హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వరంగల్ ప్రాంతాలతోపాటు ఢిల్లీలో సైతం జరిగిన అనేక ఉద్యమాలకు జిల్లా నుండి మాదిగ ఉద్యోగులను తరలించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా బండారు శంకర్ మాట్లాడుతూ.. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 ఏళ్లుగా నిబద్ధతతో, అధిష్టానం పట్ల విధేయతతో పని చేస్తున్న దానికి ఫలితంగా ఈ అవకాశం కల్పించిన మంద కృష్ణ మాదిగకి ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో మందకృష్ణ మాదిగ పెట్టిన బాధ్యతలను నెరవేర్చడానికి అహర్నిశలు పని చేస్తానని తెలిపారు.

# టీడీపీ బీసీ, మహిళా పక్షపాతి.. ఎమ్మెల్యే పరిటాల సునీత

**- ఎమ్మెల్యే సునీతను కలిసిన నూతన ఎమ్మెల్సీ దలవాయి రమాదేవి**

**- ఎమ్మెల్సీకి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సునీత**

అనంతపురం, ఆగస్టు 24 అనంత సూర్య : తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీ, మహిళా పక్షపాతి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గవర్నర్ కోటాలో నూతనంగా ఎమ్మెల్సీగా ఎంపికైన దలవాయి రమాదేవి తన భర్త కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే పరిటాల సునీతను, ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ను కలిశారు. అనంతపురం నివాసంలో ఈ మర్యాదపూర్వక భేటి జరిగింది. ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ ఎమ్మెల్సీ రమాదేవికి శుభాకాంక్షలు తెలిపి.. ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి మహిళలను రాజకీయంగా ప్రోత్సహిస్తోందన్నారు. వారికి అన్నింటా సమ ప్రధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు మహిళల ప్రాతినిథ్యం ఎక్కువగా ఉండేలా చూస్తున్నారన్నారు. అలాగే బీసీలకు అత్యధిక అవకాశాలు కల్పించింది కూడా చంద్రబాబేనన్నారు. ఈ రోజు సామాన్య క్లస్టర్ ఇన్ ఛార్జిగా ఉన్న మహిళకు, అట్టడుగు వర్గానికి చెందిన వడ్డెర



కులానికి ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వడం పట్ల ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

# 50 డివిజన్లు.. 4 పంచాయతీల్లో అభివృద్ధి కనిపిస్తోంది



* గత ఐదేళ్లలో మీరేం చేశారో చెప్పండి
* ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
* కమలానగర్‌లో ఇంటింటికి కూటమి ప్రభుత్వం
* నగరాభివృద్ధిపై హర్షం వ్యక్తం చేసిన వ్యాపారులు
* త్వరలో రూ.160 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

*అనంతపురం, ఆగస్టు 24 అనంత సూర్య :*

రెండేళ్లలో మేము చేసిన అభివృద్ధి 50 డివిజన్లు, 4 పంచాయతీల్లో కనిపిస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నాయకులు ఏం చేశారో సమాధానం చెప్పాలన్నారు. నగరంలోని కమలా నగర్‌లో ఆయన ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీఎంఎస్ కార్యాలయం వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన కూటమి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కమలా నగర్‌లోని డీసీఎంఎస్ కొట్టాలులో ప్రజలతో మాట్లాడారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా రెండేళ్లలో నగరం అభివృద్ధి చెందుతోందని ప్రజలు, కమలానగర్‌లోని వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రెండేళ్లలో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 1296 కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. 250 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులు కల్పించమన్నారు. మరో 160 కోట్లతో త్వరలోనే పనులు ప్రారంభిస్తున్నట్లు వివరించారు. అనంతపురం నియోజకవర్గంలో ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమం 85 శాతం పూర్తయిందన్నారు. మరోవైపు అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ హామీలను అమలు చేసినట్టు వివరించారు. మొదటి ఐదు సంతకాల్లో పింఛన్లు పెంచమన్నారు. గతంలో రూ.1000 పెంచేందుకు జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పట్టిందన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్క సంతకంతోనే పింఛన్లు పెంచి ఇచ్చిన మాట నిలబెట్టు కున్నారన్నారు. తల్లికి వందనం గతంలో ఇంట్లో ఎంత మంది ఉన్న అందరికీ ఇస్తామని చెప్పి జగన్ రెడ్డి మోసం చేశారన్నారు. ఇప్పుడు రికార్డు స్థాయిలో తల్లికి వందనం కింద సాయం చేస్తున్నట్లు వివరించారు. విద్యాశాఖలో మంత్రి లోకేష్ అనేక మార్పులు తీసుకురావడం వల్ల ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల నుంచి ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు చేరుతున్నారన్నారు. కేవలం ఎన్టీఆర్, చంద్ర బాబుకు మంచి పేరు వస్తుందని గతంలో అన్న క్యాంటీన్లను మూసి వేయించారన్నారు. తిరిగి ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిని తిరిపించి కేవలం రూ.5లకే మూడు పూటలా భోజనం అందిస్తున్నారని ఎమ్మెల్యే వివరించారు. రాయలసీమలో కూడా గతంలో ఎప్పుడు లేనివిధం గా పారిశ్రామికాభివృద్ధి జరుగు తోందన్నారు. హార్టికల్చర్ హబ్ కోసం రూ. 40 వేల కోట్లు కేటా యించారని.. పీపీపీ మోడల్‌లో మరో రూ.60 వేల కోట్లు తీసు కొస్తున్నారని చెప్పారు. ఒక అనం తపురం జిల్లాలోని లక్ష కోట్ల వరకు పెట్టుబడులు వచ్చాయన్నారు.



గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కియా పరిశ్రమ తీసుకొచ్చా రని గత ఐదేళ్లలో ఏ ఒక్క పరిశ్రమ కూడా అనంతపురం జిల్లాకు రాలేదని ఎమ్మెల్యే అన్నారు.

పుట్టపర్తిలో 5వ జనరేషన్‌కు చెందిన యుద్ధ విమానాలు తయారు చేసే పరిశ్రమలు కూడా వచ్చిందన్నారు. సీబీఎన్ బ్రాండ్‌తో మంత్రి నారా లోకేష్ కృషి వలన ఇన్ని పెట్టుబడులు వస్తున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, సంగా తేజస్విని, టిడిపి నాయకులు కృష్ణం రఘు, దాడి రమేష్, దాడి మల్లికార్జున, కృష్ణకుమార్, సికిందర్, తలారి గురుప్రసాద్, రాజు, దేరంగుల గోపాల్, ఈశ్వరయ్య, శ్రీనివాసులు, నాగేశ్వరరావు, పత్తిపాటి హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హర్షవర్ధన్ తేజ మృతికి బాధ్యులెవరు?

- నారా లోకేష్ సమాధానం చెప్పాలి
- శెట్టూరు హాస్టల్ విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరపాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ కుమార్



అనంతపురం, ఆగస్టు 24 అనంత సూర్య : శెట్టూరు మండల కేంద్రంలో హాస్టల్ సమీపంలోని శిథిలావస్థలో ఉన్న గోడ కూలి ఎనిమిదో తరగతి విద్యార్థి హర్షవర్ధన్ తేజ మృతి చెందడం అత్యంత విషాదకరమని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్ కుమార్ అన్నారు. ఈ ఘటనలో మరో విద్యార్థి అక్షయ గాయపడటం ప్రభుత్వ విద్యార్థుల భద్రతపై తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. హాస్టల్ పరిసరాల్లో ప్రమాదకరంగా ఉన్న శిథిల గోడను తొలగించకుండా అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహించారని ఆయన ప్రశ్నించారు. విద్యార్థుల భద్రతకు బాధ్యత వహించాల్సిన హాస్టల్ వార్డెన్, సిబ్బంది విధుల్లో ఉన్నారా ? ప్రమాదకర పరిస్థితులు ఉన్నప్పటికీ ఎందుకు ముందస్తు చర్యలు తీసుకోలేదు ? ఒక విద్యార్థి ప్రాణం పోయే వరకు అధికారులు ఎందుకు స్పందించలేదు అని ప్రశ్నించారు. విద్యాశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న మంత్రి నారా లోకేష్ ఈ ఘటనపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రత విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యానికి బాధ్యులు ఎవరో ప్రజలకు స్పష్టం చేయాలని అన్నారు. మృత విద్యార్థి హర్షవర్ధన్ తేజ కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా వెంటనే ప్రకటించాలని, గాయపడిన విద్యార్థి అక్షయకు పూర్తి స్థాయి ఉచిత వైద్యం అందించడంతో పాటు అతని కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపి నిర్లక్ష్యానికి కారణమైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లలో శిథిల భవనాలు, ప్రమాదకర గోడలు, నిర్మాణాలను తక్షణమే గుర్తించి తొలగించి, విద్యార్థుల భద్రత కోసం ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రాణాలకు విలువ ఇవ్వాలి. హర్షవర్ధన్ తేజ మృతికి న్యాయం చేయాలని పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

'చేయూత' ఉచిత కృత్రిమ చేతుల పంపిణీకి

# మాంఛూకు ఆహ్వానం



*అనంతపురం, ఆగస్టు 24, అనంతసూర్య :*

రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3160, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో చేపట్టనున్న 'చేయూత' ఉచిత కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమానికి ప్రముఖ సామాజిక సేవా సంస్థ ఆర్డీటీ ప్రతినిధి మాంఛూ ఫెర్రర్‌ను నిర్వాహకులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం ఈనెల 30వ తేదీన అనంతపురంలోని ఎస్ఎస్‌బీఎన్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించనున్నారు. అవసరమైన వారికి పూర్తిగా ఉచితంగా కృత్రిమ చేతులు అందించే ఈ కార్యక్రమం ద్వారా అనేక మంది దివ్యాంగులకు చేయూతనందించాలనే లక్ష్యంతో రోటరీ డిస్ట్రిక్ట్ 3160, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్తంగా ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ సందర్భంగా మోంచో ఫెర్రర్ మాట్లాడుతూ.. సామాజిక సేవా రంగంలో రోటరీ ఇంటర్నేషనల్ చేస్తున్న సేవలను అభినందించారు. ముఖ్యంగా అవసరంలో ఉన్న ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో నిజమైన మార్పును తీసుకువస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఆయన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అనిల్ కుమార్, డాక్టర్ మనోరంజన్ రెడ్డి, రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్‌కు చెందిన సుధీర్ తదితరులు పాల్గొన్నారు. ఈనెల 30న జరిగే 'చేయూత' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కృత్రిమ చేతుల అవసరం ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# ఎమ్మెల్సీ రమాదేవికి గజమాలతో సత్కారం



*అనంతపురం, ఆగస్టు 24 అనంత సూర్య :*

గవర్నర్ కోటాలో నూతనంగా ఎమ్మెల్సీగా ఎంపికైన దలవాయి రమా దేవి, ఆమె భర్త దలవాయి వెంకటనారాయణలను 9వ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కృష్ణం రఘు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరోసారి బీసీల పక్షపాతి తెలుగుదేశం పార్టీ అని నిరూపించిందన్నారు. మొదటి నుంచి మహిళలను పార్టీ రాజకీయంగా ప్రోత్సహిస్తోందన్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు మహిళల ప్రాతినిథ్యం ఎక్కువగా ఉండేలా చూస్తున్నారన్నారు. అలాగే బీసీలకు అత్యధిక అవకాశాలు కల్పించింది కూడా చంద్రబాబేనన్నారు. సామాన్య క్లస్టర్ ఇన్‌ఛార్జిగా ఉన్న మహిళకు, అట్టడుగు వర్గానికి చెందిన వడ్డెర కులానికి ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వడం పట్ల ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో 5వ డివిజన్ నాయకులు, బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్‌ఛార్జ్ మారుతీప్రసాద్, కో క్లస్టర్ చంద్రమౌళి, ఆటో యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణ, గంపాల్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెనుకొండలో బిజెపిని బలోపేతం చేస్తాం..



పెనుకొండ, ఆగస్టు 24:( అనంత సూర్య) : పెనుకొండ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి మనవడు రమాకాంత్ రెడ్డి కొడుకు అయిన పార్థసారధి రెడ్డి బిజెపి పార్టీలో చేరారు. ఆదివారం విజయవాడలోని బిజెపి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఇన్చార్జ్ మాధవ్, సత్యసాయి జిల్లా ఇన్చార్జ్ జిఎం శేఖర్ల సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా స్వగ్రామమైన సోమందేపల్లికి పార్థసారథి రెడ్డి రాకతో అభిమానులు కేరింతల నడుమ నల్గొండ రాయునపల్లివై జంక్షన్ నుండి పెద్ద ఎత్తున టపాసులు బాణసంచా పేలుస్తూ పూలమాలలు సా లు వాళ్ళతో అభిమానుల కేరింతల నడుమ ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పార్థసారధి రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ బిజెపి భావజాలం సిద్ధాంతాలు నచ్చడం, మోడీ పనితీరు దేశానికి అవసరం అన్న నినాదంతో బిజెపి పార్టీలో చేరినట్లు తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల తో పాటు శాసనసభ ఎన్నికలలో పెనుకొండలో బిజెపిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. త్వరలోనే పెద్ద ఎత్తున పెనుగొండ నియోజకవర్గ వ్యాప్తంగా అభిమానులు బిజెపిలో చేరుతారని ప్రకటించారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ కూటమి నేతలతో పెనుకొండలో పనిచేస్తామన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉంది

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ - గార్లదిన్నె బస్టాండ్‌లో విగ్రహావిష్కరణ - పోటెత్తిన జనం..






*అనంతపురం, ఆగస్టు 24, అనంతసూర్య :*

గార్లదిన్నె మండలంలోని బస్టాండ్ ఆవరణంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామా రావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందని ఎంపీ అంబికా లక్ష్మీనారా యణ పేర్కొన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత నందమూరి తారక రామారావు.. సినీ రంగంలో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఆయన, రాజకీయ రంగంలోకి ప్రవేశించి 'తెలుగు వారి ఆత్మగౌరవం' నినాదంతో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని కొనియాడారు. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని, ఆయన సేవలు, ఆశయాలు, సిద్ధాంతాలు నేటికీ తరతరాలకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేయడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంతిమడుగు కేశవరెడ్డి, టీడీపీ నాయకులు ఆలం నర్సానాయుడు, మండల కన్వీనర్ పండు, కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

## - విద్యార్థి నేత అమర్ యాదవ్



అనంతపురం, ఆగస్టు 24 అనంత సూర్య : జిల్లాలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో అనేక రకాల సమస్యలు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ నేతలు ప్రజా సమస్య వేదికలో జేసీ విష్ణు చరణ్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో అమర్ యాదవ్ మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ హాస్టల్లో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాళ్ళు, నీటి సమస్య అధికంగా ఉందని, తాము అనేకసార్లు కలెక్టర్లకు, ఉన్నత అధికారులకు వందలసార్లు వినవించినా లాభం లేకుండా పోయిందన్నారు. నిన్న శెట్టూరు మండలంలో ఉన్న ఎస్సీ హాస్టల్ 8వ విద్యార్థి హర్షవర్ధన్ తేజ్ హాస్టల్ కాంపౌండ్ వాల్ మీద పడి మరణించారన్నారు. మరొక విద్యార్థి అక్షయకి గాయాలవడం బాధాకర విష-యమన్నారు. ప్రభుత్వాలు పేద విద్యార్థుల కోసం, విద్యార్థుల చదువుల కోసం కోట్లాది రూపాయల ఖర్చు చేస్తున్నా.. లాభం లేకుండా పోతుందన్నారు. జిల్లాలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లకు కొత్త భవనాలు, కొత్త మరుగుదొడ్లు, కొత్త కాంపౌండ్ వాళ్లు, కొత్త నీటి కోసం బోర్లు తదితర వాటికి కొత్తగా నిధులు మంజూరు చేసి పేద విద్యార్థుల ఉన్న చదువులకు సహాయం చేయాలని జేసీకి విన్నవించారు. అదేవిధంగా మరణించిన ఎస్సీ హాస్టల్ విద్యార్థి హర్షవర్ధన్ కుటుంబానికి ప్రభుత్వం రూ.25 లక్షల ఆర్థికసాయం చేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని, గాయపడిన విద్యార్థి అక్షయకు వైద్యం ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ హాస్టల్లో ఇలాంటి సమస్య తలెత్తకుండా ఉన్నతాధికారులను ఆదేశించి సమస్యలకు నాంది పలకాలని కోరారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405